**INCE కోపరేటివ్ సొసైటీ సర్క్యులర్ నెం. 11/2025-26**

# అదనపు ప్రయోజనాలతో కూడిన ప్రమాద బీమా పాలసీ !
# ప్రమాద, ఆరోగ్య బీమా పథకాలలో చేరాలని సభ్యులకు విజ్ఞప్తి !!

గౌరవ మిత్రులారా ! **- INCE కోపరేటివ్ సొసైటీ**

మన సొసైటి సభ్యులకు, వారి కుటుంబ సభ్యులకు ఉపయోగకరంగా ఉండడం కోసం గత 33 సంవత్సరాల నుండి ప్రమాద బీమా, ఆరోగ్య బీమా పథకాలను సొసైటీ ద్వారా అమలు జరుపుతున్నాము. కావాలనుకొనే సభ్యులకు భవిష్యత్తులో కూడా కొనసాగించాలని పాలకవర్గం నిర్ణయించింది.

2025-26 సంవత్సరంలో 63,31,362/- రూపాయలు ప్రీమియం కేంద్ర ప్రభుత్వం విధించిన జి ఎస్ టి తో కలుపుకొని న్యూ ఇండియా ఇన్స్యూరెన్స్ కంపెనీకి చెల్లించాము. ఈ సంవత్సరంలో కేవలం 20 లక్షల పాలసీకు సంబంధించి 1 క్లెయిమ్ మాత్రమే వచ్చింది. క్లెయిముకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు ఇన్స్యూరెన్స్ కంపెనీకు చేరాయి. తదుపరి విచారణ జరుగుతుంది. 2026-27 సంవత్సరానికి ప్రమాద బీమా రెన్యువల్ చేయవలసి ఉంది. పాలకవర్గం అభ్యర్థన మేరకు ప్రస్తుతం కొనసాగుతున్న బీమా పాలసీతో పాటు అదనపు ప్రయోజనాలను (యాడ్-ఆన్) కలుపుకొని న్యూ ఇండియా వారు కొటేషన్ ఇవ్వడం జరిగింది. తేది 05.03.2026న జరిగిన పాలకవర్గ సభ్యుల సమావేశం సభ్యులకు ఉపయోగకరమైన అదనపు ప్రయోజనాల (యాడ్-ఆన్)తో కూడిన ప్రమాద బీమా పాలసీ తీసుకోవాలని నిర్ణయం చేసింది. పాలకవర్గం ఇన్స్యూరెన్స్ కంపెనీ యాజమాన్యంతో సుదీర్ఘ చర్చలు జరిపి గతంలో చెల్లించిన ప్రీమియం మొత్తం, వచ్చిన సరాసరి క్లెయిములు, కంపెనీ చెల్లించిన బీమా క్లెయిముల పూర్తి వివరాలను వారికి వివరించడం జరిగింది. ఇన్స్యూరెన్స్ కంపెనీ సీనియర్ అధికారులను సంప్రదించడం జరిగింది. అలాగే ఇటీవల ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు అనుగుణంగా సభ్యుని పై ఆధారపడిన అత్తమామలకు కూడా ప్రస్తుత పాలసీలో అవకాశం కల్పించాలని కోరడం జరిగింది. ఇన్స్యూరెన్స్ అధికారులు పై విషయాలను పరిగణనలోకి తీసుకుని అదనపు ప్రయోజనాలతో సభ్యుని ప్రమాద బీమా ప్రీమియంను జి ఎస్ టీ తో కలుపుకొని రూ. 755/-లకు ఇవ్వడం జరిగింది. అధికారులతో సుదీర్ఘ చర్చలు తర్వాత ఇచ్చిన ప్రస్తుత ప్రీమియం మరియు గత ప్రీమియం రేట్లను జి ఎస్ టి తో కలుపుకొని క్రింద పట్టికలో సభ్యులు చూడగలరు.

**PERSONAL ACCIDENT POLICY PREMIUMS COMPARISON TABLE**

| Insured Person | Coverage (Rs.) | 2025-2026 PREMIUM | | | (WITH ADD-ON COVERS) 2026-2027 PREMIUM | | |
|---|---|---|---|---|---|---|---|
| | | Premium | GST | Total Premium (Rs.) | Premium (Rs.) | GST | Total Premium (Rs.) |
| Member | 20 Lakhs | 621 | 112 | 733 | 640 | 115 | **755** |
| Spouse | 10 Lakhs | 187 | 34 | 221 | 204 | 37 | **241** |
| Children | 05 Lakhs | 135 | 24 | 159 | 147 | 26 | **173** |
| Parents/ Parents-in-law | 05 Lakhs | 149 | 27 | 176 | 165 | 30 | **195** |

**MEDI-CLAIM POLICY-2026-2027**

| Mediclaim for 20,000/- | | | | Mediclaim for 1,00,000/- | | | |
|---|---|---|---|---|---|---|---|
| Age(Yrs) | Premium (Rs.) | GST | Total | Age(Yrs) | Premium (Rs.) | GST | Total |
| 00-35 | 264 | 48 | **312** | 00-35 | 1525 | 275 | **1800** |
| 36-45 | 277 | 50 | **327** | 36-45 | 1650 | 297 | **1947** |
| 46-50 | 449 | 81 | **530** | 46-50 | 2640 | 475 | **3115** |
| 51-55 | 677 | 122 | **799** | 51-55 | 3950 | 711 | **4661** |
| 56-60 | 875 | 158 | **1033** | 56-60 | 5250 | 945 | **6195** |
| 61-65 | 1059 | 191 | **1250** | 61-65 | 6250 | 1125 | **7375** |
| 66-70 | 1209 | 218 | **1427** | 66-70 | 7250 | 1305 | **8555** |

**ప్రమాద బీమా పాలసీ అదనపు ప్రయోజనాల(యాడ్-ఆన్) వివరాలు :** ప్రమాదవశాత్తు మరణించిన సభ్యులందరికీ ప్రమాద బీమా (టేబుల్ D) కవర్ చేయబడుతుంది. 2 అవయవాలు/2 కళ్లు (లేదా) 1 అవయవం & 1 కన్ను-100% బీమా, 1 అవయవం లేదా 1 కన్ను- 50% బీమా, ఇవి కాకుండా ఇతర గాయాల వల్ల శాశ్వత మొత్తం వైకల్యం-100% బీమా, శాశ్వత పాక్షిక వైకల్యం శాతాన్ని బట్టి బీమా చెల్లింపు 1% నుండి 75% వరకు ఉంటుంది. బీమా చేయబడిన వ్యక్తి మరణించినట్లయితే అతని బీమాలో 10% గరిష్టంగా రూ.25,000/-లను 25 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న వారి ఇద్దరు పిల్లలకు విద్యా గ్రాంట్‌గా ఇవ్వబడుతుంది. ఈ పై కవరేజీలు ఉద్యోగులకు మాత్రమే వర్తిస్తాయని సభ్యులు గమనించగలరు. ప్రమాదం కారణంగా బీమా చేయబడిన వ్యక్తి మరణించినట్లయితే బీమాలో 2% మొత్తం లేదా రూ.10,000/- ఏది తక్కువైతే అది మృతదేహాన్ని తరలించడానికి చెల్లించబడుతుంది.

**గమనిక :** ప్రమాద బీమా పాలసీ పిల్లలకు 5 నుండి 25 సంవత్సరాల వరకు మాత్రమే వర్తిస్తుంది. పాలసీ ప్రారంభించే సమయానికే ఉద్యోగంలో ఉన్నా, వివాహం అయినా (ఇండిపెండెంట్) పిల్లలకు ఎటువంటి కవరేజ్ వర్తించదు. సభ్యులపై ఆధారపడిన తల్లిదండ్రులకు లేదా అత్తమామలకు (రెండూ ఒకే సారి వర్తించవు) గరిష్ట వయోపరిమితి 70 సంవత్సరాల వరకు మాత్రమే వర్తిస్తుంది. ఈ పాలసీ పరిమితిల్లో లేనివారు రుసుము చెల్లించినా, ఈ పాలసీ వర్తించదని సభ్యులు గమనించగలరు.

**మెడిక్లెయిమ్ :** మన సభ్యులు వారి కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యాలు కోసం ఆరోగ్య బీమా (మెడిక్లెయిం) పాలసీను అమలు జరుపుతున్న సంగతి మీకు తెలుసు. కొంత మంది సభ్యులు అనేక సంవత్సరాలుగా రూ. 20,000/-లు, రూ. 1,00,000/-ల పాలసీలలో కొనసాగుతున్నారు. రూ. 20,000/- మెడిక్లెయిమ్ పాలసీ మనకోసం మాత్రమే కొనసాగిస్తున్నది. ఈ పథకంలో సభ్యుడు, సభ్యుని భార్య/భర్త, తల్లిదండ్రులు లేదా అత్తమామలకు (రెండూ ఒకే సారి వర్తించవు) మరియు పిల్లలు చేరవచ్చును. సభ్యులు ఈ పాలసీలో కొనసాగాలనుకుంటే న్యూ ఇండియా ఇన్స్యూరెన్స్ కంపెనీ వారిచ్చిన మెడిక్లెయిమ్ ప్రీమియం వివరాలను పైన తెలిపిన పట్టికలో చూడగలరు.

వ్యక్తిగత ప్రమాద బీమా పథకం 16-04-2026 నుండి ఆరోగ్య భీమా పథకం 22-04-2026 నుండి అమలులోకి వస్తుంది. ఈ స్కీమ్ లో ఇప్పటికే ఉన్న వారి సభ్యత్వం రెన్యువల్ చేయబడుతుంది. కొత్తగా చేరదలుచుకున్న వారు, ఇటీవల నామకరణంలో మార్పులు చేసినా(ధ్రువీకరణ పత్రం సమర్పించాలి), ఇప్పటికే కొనసాగుతూ మరణించిన పాలసీదారుల పేర్లను తొలగించాలనుకునేవారు మరియు విరమించుకోవాలనుకునేవారు తేది 31-03-2026 లోపు రాతపూర్వక దరఖాస్తు ద్వారా సొసైటీకి తెలియజేయాల్సి ఉంటుంది. దరఖాస్తు ఫారాలు పాలకవర్గ సభ్యుల వద్ద, డెలిగేట్స్ మరియు సొసైటీ వద్ద లభ్యమవుతాయి.

పాలకవర్గం తరపున

*అభినందనలతో....*

విశాఖపట్నం
17-03-2026

**యడ్ల అంజని రాజేష్**, కార్యదర్శి,
**INCE కోపరేటివ్ సొసైటీ**

## INCE Co-Operative Society Circular No. 11/2025-26

# ACCIDENT INSURANCE POLICY WITH ADD-ON BENEFITS !

## APPEAL TO MEMBERS TO JOIN ACCIDENT AND HEALTH INSURANCE SCHEMES !!

*Hon'ble Members !*

**- INCE COOPERATIVE SOCIETY**

For the benefit of our society members and their families, we have been implementing accident and health insurance schemes through the society for the last 33 years. The Board of Management has decided to continue it in the future for the members who desire to continue it.

In the year 2025-26, we paid a premium of Rs. 63,31,362/- including the GST imposed by the Central Government to New India Insurance Company. This year, only 1 claim has been received regarding the policy of Rs. 20 lakhs. The documents related to the claim have been received by the insurance company. Further investigation is going on. The accident insurance is to be renewed for the year 2026-27. As per the request of the Board of Management, New India has given a quotation including additional benefits (add-ons) along with the existing insurance policy. The meeting of the Board of Directors was held on 05.03.2026 decided to take an accident insurance policy with useful additional benefits (Add-ons) for the members. The Board of Management held long discussions with the management of the insurance company and explained to them the amount of premium paid in the past, the average claims received and the complete details of the insurance claims paid by the company. Senior officials of the insurance company were contacted. Also, in accordance with the orders issued recently by the Ministry of Health and Family Welfare, Government of india it was requested to provide an opportunity to the parents-in-law who are dependent on the member under the current policy. Considering the above matters, the insurance officials gave the member's accident insurance premium with additional benefits (Add-ons) including GST at Rs. 755/-. Members can see the current premium and past premium rates including GST after lengthy discussions with the authorities in the below table.

**PERSONAL ACCIDENT POLICY PREMIUMS COMPARISON TABLE**

| Insured Person | Coverage (Rs.) | 2025-2026 PREMIUM | | | (WITH ADD-ON COVERS) 2026-2027 PREMIUM | | |
|---|---|---|---|---|---|---|---|
| | | Premium | GST | Total Premium (Rs.) | Premium (Rs.) | GST | Total Premium (Rs.) |
| Member | 20 Lakhs | 621 | 112 | 733 | 640 | 115 | **755** |
| Spouse | 10 Lakhs | 187 | 34 | 221 | 204 | 37 | **241** |
| Children | 05 Lakhs | 135 | 24 | 159 | 147 | 26 | **173** |
| Parents/ Parents-in-law | 05 Lakhs | 149 | 27 | 176 | 165 | 30 | **195** |

**MEDI-CLAIM POLICY-2026-2027**

| Mediclaim for 20,000/- | | | | Mediclaim for 1,00,000/- | | | |
|---|---|---|---|---|---|---|---|
| Age(Yrs) | Premium (Rs.) | GST | Total | Age(Yrs) | Premium (Rs.) | GST | Total |
| 00-35 | 264 | 48 | **312** | 00-35 | 1525 | 275 | **1800** |
| 36-45 | 277 | 50 | **327** | 36-45 | 1650 | 297 | **1947** |
| 46-50 | 449 | 81 | **530** | 46-50 | 2640 | 475 | **3115** |
| 51-55 | 677 | 122 | **799** | 51-55 | 3950 | 711 | **4661** |
| 56-60 | 875 | 158 | **1033** | 56-60 | 5250 | 945 | **6195** |
| 61-65 | 1059 | 191 | **1250** | 61-65 | 6250 | 1125 | **7375** |
| 66-70 | 1209 | 218 | **1427** | 66-70 | 7250 | 1305 | **8555** |

**Add-on Benefits of Accident Insurance Policy:** Accidental death benefit (Table D) will be covered for all members/policy holders. 2 limbs/2 eyes (or) 1 limb & 1 eye - 100%, 1 limb (or) 1 eye - 50%, Permanent total disability due to other injuries - 100%, Permanent partial disability insurance payout will be from 1% to 75% depending on the percentage of disability. In case of the death of the insured person, 10% of his insurance is subject to a maximum of Rs. 25,000/- will be given as an education grant to two children of the insured below the age of 25 years. Members should note that the above coverages apply only to employees. In case of the death of the insured person due to an accident, 2% of the sum assured or Rs. 10,000/- whichever is less will be paid for the carriage of the dead body.

**NOTE :** The Accident Insurance Policy applies only to children between the ages of 5 and 25 years. No coverage applies to children, whether employed or married (independent) at the time of inception of the policy. The maximum age limit for dependent parents (or) parents-in-law (both at a time are not covered) is applicable only up to 70 years. Members may note that this policy does not apply to those who are not within the limits of this policy, even if they pay the premium. Members are requested to follow these guidelines while making the request for policy.

**MEDICLAIM :** As you know, our members are implementing a health insurance (mediclaim) policy for medical facilities for their family members. Some members have been continuing with policies of Rs. 20,000/- and 1,00,000/- for many years. The Rs. 20,000/- Mediclaim policy is being continued only for us. This scheme can be extended to the member, his/her spouse, parents (or) parents-in-law (both at a time are not covered) and children. If the member wants to continue in this policy, they can see the details of the mediclaim premium given by the New India Insurance Company in the above table.

The Personal Accident Insurance(GPA) policy will be effective from 16-04-2026 and the Health Insurance policy from 22-04-2026. The membership of the existing members in this scheme will be renewed. Those who want to join the scheme, even if there are any recent changes in the name (document should be submitted), those who want to remove the names of the deceased policy holders who are already continuing and those who want to withdraw should inform the society by writing on or before 31-03-2026. Application forms are available with the Board of Directors, Delegates and at the society office.

*With best Wishes*

Visakhapatnam

Date : 17-03-2026

***On behalf of Board of Management***

**Y A RAJESH, Secretary,**

**INCE CO-OPERATIVE SOCIETY**